నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com


ఎడిటర్ : చింతల రామక్రిష్ణ సంపుటి: 3 సంచిక: 218 శనివారం, 30 నవంబర్, 2024 పేజీలు - 4 వెల : 3/-





# ధరణి అర్జీలకు మోక్షం?





- పెండింగ్ దరఖాస్తులపై స్పెషల్ ఫోకస్
- లక్షకు పైగా పెండింగ్‌లో అర్జీలు ఉన్నాయని వెంటనే పరిష్కరించాలి
- అర్జీలను తహసీల్దార్ స్థాయి అధికారులు స్వీకరించాలి
- ప్రభుత్వం వచ్చాక 3 సార్లు స్పెషల్ డ్రైవ్‌లు.. అయినా పెండింగ్ అప్లికేషన్లు క్లియర్ కాలేదు
- ప్రత్యేకంగా రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, యాదాద్రిలో ఎక్కువ అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి

హైదరాబాద్

ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్‌ఏ నవీన్‌మిత్తల్ ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇవాళ (గురువారం) అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్‌మిత్తల్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. లక్షకు పైగా పెండింగ్‌లో అర్జీలు ఉన్నాయని వెంటనే

## గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి

- అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తాం
- గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై రేవంత్ ఆగ్రహం
- పాఠశాలలు, గురుకులాల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశం
- పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలన్న రేవంత్

హైదరాబాద్

విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలని అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వసతిగృహాల్లో తరచూ ఘటనలు చోటుచేసుకోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. బాధ్యులైన వారిపై వేటు వేయాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలని, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.





### వచ్చే నెల 4న శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్‌వీ సి.59 రాకెట్ ప్రయోగం

- డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 మరో రాకెట్‌ను ఇస్రో ప్రయోగించనుంది
- ఈ రాకెట్ ద్వారా రిశాట్-1బీ అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు వాణిజ్యపరమైన ఉపగ్రహాలను ప్రయోగించబోతున్నారు.



## వాళ్ల వ్యాఖ్యలపై నేను స్పందించను

- అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తెచ్చుకుంటామని
- హైదరాబాద్ -విజయవాడ 65వ జాతీయ రహదారికి వచ్చే జనవరి చివరిలో టెండర్లు పిలిచి మార్చిలోపు ఆరు లైన్ల రహదారిగా మార్చుతాం
- రూ. 30 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీలను ఆహ్వానించి వారితో శంకుస్థాపన చేయిస్తా
- మంత్రి కోమటిరెడ్డి షాకింగ్ కామెంట్స్

## నెరవేరిన ఎన్నో ఏళ్ల కల

- తెలంగాణకు కేంద్రం అదిరిపోయే శుభవార్త...
- 55 ఏళ్లుగా ఇక్కడి ప్రజలు, ఉద్యోగులు కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆందోళనలు చేస్తున్నా తెలిసిందే.
- కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ.. ఇక్కడి ప్రజల ఎన్నో ఏళ్ల కల.
- ఏపీ నుంచి విడిపోయాక రైల్వే కనెక్టివిటీ తక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ
- ఖాజీపేటలో రైల్వే తయారీ యూనిట్(ఆర్ ఎం యు) ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం



వరంగల్

ఉమ్మడి వరంగల్ వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. విభజన హామీలలో మరో హామీని కేంద్రం ప్రభుత్వం నెరవేర్చింది. ఖాజీపేటలో రైల్వే తయారీ యూనిట్(ఆర్ ఎం యు) ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖాజీపేటలోని వ్యాగన్ ఫ్యాక్టరీని కేంద్ర రైల్వేశాఖ అప్ గ్రేడ్ చేసింది. ఈ మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంకు రైల్వే బోర్డు లేఖ రాసింది. 55 ఏళ్లుగా ఇక్కడి ప్రజలు, ఉద్యోగులు కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆందోళనలు చేస్తున్నా తెలిసిందే. 2014లో ఏపీ విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్రం ప్రభుత్వం హామీ ఇచ్చింది. 2023లో వ్యాగన్ తయారీ పరిశ్రమపై ఓ ప్రకటన చేసింది కానీ అమల్లోకి రాలేదు. మరోవైపు దక్షిణ భారతదేశానికి గేట్‌వేగా ఉన్న కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా చేయాలని పలువురు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఉత్తర, దక్షిణ ధ్రువాలను కలపడంతో పాటు బొగ్గు రవాణాలో కీలకంగా ఉన్న కాజీపేట జంక్షన్‌ను



## ప్రధాని మోదీ హత్యకు ప్లాన్ అంటూ బెదిరింపు కాల్

### అప్రమత్తమైన పోలీసులు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హత్య బెదిరింపులు వచ్చాయి ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.



### ఢిల్లీలో పేలుడు.. హైటెన్షన్

- రద్దీగా ఉండే ప్రశాంత్ విహార్‌లో ఓ స్వీట్ షాప్ వద్ద పేలిన బాంబు
- పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో పేలుడు జరగడం తీవ్ర కలకలం
- పేలుడు జరిగిన ప్రాంతంలో తెల్లని పౌడర్‌ను పోలీసుల గుర్తింపు

## జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణం



- ప్రమాణం చేయించిన గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్
- ముఖ్యమంత్రిగా హేమంత్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి.
- హాజరైన కుటమి హేమాహేమీలు

# సృజనాత్మకత, ఇంజనీరింగ్ నైపుణ్యాల ప్రదర్శన

**– గీతంలో విజయవంతంగా ఇంజనీరింగ్ తొలి ఏడాది విద్యార్థుల ప్రాజెక్టు ఎక్స్ పో**





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఇంజనీరింగ్ తొలి ఏడాది విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న అసాధారణ సృజనాత్మకత, ఇంజనీరింగ్ నైపుణ్యాలను వెలితీసేలా శుక్రవారం 'ప్రాజెక్టు ఎక్స్ పో'ను నిర్వహించారు. టెక్నాలజీ ఎక్స్ ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ (టీపీఈ) లాబొరేటరీలో ఏర్పాటు చేసిన ఈ ఒకరోజు పోటీలో దాదాపు పది సాంకేతిక బృందాలు తమ వినూత్న ప్రతిభను ప్రదర్శించాయి. కాయిన్ ఆధారిత మొబైల్ ఛార్జింగ్ పరికరం (అంటే మనవద్ద ఛార్జర్ లేకపోయినా బజారులో కాయిన్ వేసి ఛార్జింగ్ చేసుకునేలా), వేలిముద్ర ఆధారిత ఓటింగ్ యంత్రం (అంటే దొంగ ఓట్లు, రిగ్గింగ్ లకు మంగళం పాడేలా), మోపింగ్ రోబోట్, లైన్ ఫాలోయింగ్ రోబోట్, లైట్ సీకింగ్ రోబోట్, స్మార్ట్ బ్లైండ్ స్టిక్, రోబోటిక్ ఆర్మ్, పొగను గుర్తించే పరికరం, ఆటోమేటెడ్ వాక్యూమ్ క్లీనర్ వంటి ప్రాజెక్టులను తొలి ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రదర్శించారు. గీతం పూర్వ విద్యార్థి, జీరో మొబైల్ వ్యవస్థాపకుడు విజయ్, ఆయన సహ వ్యవస్థాపకులు మరో ఇద్దరితో కలిసి ఈ ప్రదర్శనలో ఉంచిన పదింటిలో మూడు ప్రాజెక్టులను విజేతలుగా ఎంపిక చేశారు. 'అత్యాధునిక ల్యాబ్ లను నెలకొల్పి విద్యార్థులకు అభ్యాసంతో కూడిన విద్యను గీతం అందించడమే గాక, వారిలో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించడం గర్వకారణమని' విజయ్ వ్యాఖ్యానించారు. విద్యార్థులను ఆవిష్కరణల వైపు పురిగొల్పడం గీతం నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన ప్రొఫెసర్ పున్నా ఈశ్వరయ్య మాట్లాడుతూ, 'టీపీఈ ల్యాబ్ లక్ష్యం విద్యార్థి కెరీర్ ప్రారంభ దశలోనే సాంకేతిక అంశాలను పరిచయం చేయడం. ఉత్పత్తులను సాధించడానికి తొలి ఏడాది బీటెక్ విద్యార్థులను ప్రేరేపిస్తున్నాం. వారు ఒక కాన్సెప్ట్ తో ముందుకొచ్చి, దాని కార్యాచరణను ప్రదర్శించడానికి ఉత్పత్తిని రూపొందించాలి' అని వివరించారు. ముగ్గురు న్యాయ నిర్ణేతలతో కూడిన వ్యవస్థాపకుల ప్యానెల్, గూగుల్, అమెజాన్ వంటి సంస్థలలో వారు సమకూర్చుకున్న అనుభవంతో ప్రతి ప్రదర్శనను నిశితంగా పరిశీలించి, వాటిని మెరుగుపరచడానికి తగిన సూచనలు, సలహాలను అందజేశారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేసి, వారు మరిన్ని ప్రాజెక్టులు చేపట్టేలా ప్రోత్సహించారు.

# రామకోటి రామరాజు జన్మదినం సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు

**– లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు ఘన సన్మానం**
**– లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం: రామకోటి రామరాజు**





గజ్వేల్, వాస్తవ తెలంగాణ న్యూస్: శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు జన్మదినం సందర్బంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో రామకోటి రామరాజును శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణి కార్యక్రమంలో రామకోటి రామరాజు పాల్గొని అందరికీ అల్పాహారం పంపిణి చేశారు. ఈ సందర్బంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 4 సంవత్సరాల నుండి సేవా చేస్తున్న లయన్స్ క్లబ్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. సేవా చేయడం అందరికీ సాధ్యం కాదని మనసున్న మహారాజులకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, దొంతుల సత్యనారాయణ,సామజిక కార్యకర్త సాధక్ పాషా, రాము లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు కృషి చేసిన వైద్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానం





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ సెంట్రల్ క్వాలిటీ సూపర్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ సమీక్షలో మొదటి ప్రయత్నంలోనే జాతీయస్థాయిలో 7వ స్థానం సాధించిన శుభ సందర్భంగా.. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో..అవార్డు రావడానికి కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా చెందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి జాతీయస్థాయిలో అవార్డు రావడం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి గర్వకారణమని ఎంఎల్ఏ జిఎంఆర్ అన్నారు. భవిష్యత్తు లోనూ మరిన్ని అవార్డులు సాధించాలని అభిలాషించారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సంపూర్ణ సహకార అందిస్తున్నామని తెలిపారు. హాజరైన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వైద్యశాఖ జిల్లా అధికారులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పొగ మంచు సమయంలో ప్రయాణాలు జాగ్రత్తగా చేయాలి సంగారెడ్డి ఎస్పి రూపేస్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. పొగ మంచు ఉంటుంది అన్న ప్రతిరోజు ఉదయం 8 గంటల వరకు వాహనాలను జాగ్రత్తగా నడపాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. లైట్లు వేసిన పొగ మంచి కారణంగా వాహనాలు దగ్గరకు వచ్చేవరకు కనిపించవని పేర్కొన్నారు. పరిమితం వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని తెలిపారు. చలికాలంలో వాహనాలు నడిపిన సమయంలో హెడ్లైట్లు ఇండికేటర్లు వాడటం శ్రేయస్కరమని ఆయన పేర్కొన్నారు. వీలైనంతవరకు వాహనా దారులు చలికాలం వేళల్లో ఎండ వచ్చేవరకు ఆగి ఉదయం 8 తర్వాత వెళ్లడం మంచిదని ఆయన సూచించారు. పొగ మంచులో వేళలో వెళ్తే మబ్బుల ప్రయాణం ప్రమాదాలకు కారణం అవుతుందని ఆయన తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే సురక్షిత వాహనాలను పరిమిత వేగంతో నడపాలని ఆయన సూచించారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**– జిల్లా బీజేపి ఓబీసీ కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయకుమార్**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: లాగిచర్ల బాధితులకు అండగా నిలుస్తున్న బిజెపి నాయకులను ఈ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేస్తుందని ఓబిసి జిల్లా కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ అన్నారు. లాగిచర్ల బాధితులకు అండగా నిలిచేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని జిల్లా ఓబీసీ కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ ను గుమ్మడిదల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. లాగిచర్ల బాధితులకు అండగా నిలుస్తున్న బిజెపి నాయకులను ఈ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. వారికి న్యాయం జరిగేంతవరకు బిజెపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

# ఇరిగేషన్ డిపార్ట్మెంట్, తాసిల్దార్లకు మెమోరండం.



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామంకు సంబంధించిన రైతులు వెల్తురు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 421 425 426 427 435 436 గల సర్వే నెంబర్లలో జే గ్రూప్ , శుభ గృహ ఇన్ఫ్రా పేరు గల వెంచర్లో చోట వాగు ఎన్నో ఏళ్ల నుండి ప్రవహిస్తున్నది. వెంచర్ యాజమాన్యం ప్రస్తుతం సౌటవాగు ఈ పేరు గల వెంచర్లో మధ్యలో ఉన్నందు వల్ల దానిని దారి మళ్ళిస్తున్నారు కావున భవిష్యత్తులో ఆ శివారులోని భూములు పంటలు నష్టమయ్యే ప్రమాదం ఉన్నందున తగు చర్యలు తీసుకోగలరని మనవి వెల్టూరు గ్రామ రైతులు వెంకటేశం బాలయ్య విట్టల్ మల్లేశం రాజు శంకరయ్య,గొల్ల నవీన్ కుమార్,శేఖర్ గౌడ్,సిద్దాన్న, మల్లేపల్లి మల్లేశం,కొత్తగోళ్ళ మల్లేశం, మ్.వెంకటేశం చాకలి వెంకటేశం,నీరడి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి దీక్షా దివాస్ తరలిన పార్టీ శ్రేణులు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..... టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా కంది గ్రామం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద దిగిసా దివాస్ కార్యక్రమానికి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు సంగారెడ్డి నియోజకవర్గ నుంచి వచ్చినటువంటి అందరు ప్రజలు దీక్ష దివాస్ కార్యక్రమానికి తరలి వెళ్లడం విశేషమని ఆయన తెలిపారు. 9:30 ఏళ్ల సంవత్సరం పాటు టిఆర్ఎస్ పరిపాలించినటువంటి ప్రభుత్వ పథకాలను తీసేసిన కాంగ్రెస్ గవర్నమెంట్ ఏం చేస్తుందో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కెసిఆర్ త్యాగాల ఫలితమే తెలంగాణ ఎన్నో ప్రాణ త్యాగాలు అమరుల ఫలితమే ఈ బంగారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో దిగజార్చు ఉందని వారు తెలిపారు. 6 గ్యారంటీలు అని చెప్పి తెలంగాణ రైతు రంగాన్ని బడుగు సామాజిక వర్గాలను మోసంతో వంచించింది అని కెసిఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి పథంలో నడిపించారు మళ్లీ తొందర్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు తద్యమని దీక్షా దివాస్ నాయకులు తెలిపారు.

# టెన్త్ ఇంటర్నల్ మార్కుల రద్దుపై వెనక్కి తగ్గిన ప్రభుత్వం

టెన్త్ పరీక్షల్లో ఇంటర్నల్ మార్కుల రద్దు నిర్ణయాన్ని తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ఇంటర్నల్ మార్కులు రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని 2024-25 విద్యాసంవత్సరానికి నిలిపివేయాలని నిర్ణయించుకుంది. ఇప్పటివరకు ఇంటర్నల్ పరీక్షలకు 20 మార్కులు.. వార్షిక పరీక్షలకు 80 మార్కులు ఉన్నాయి. కాగా, 2024-25 నుంచి ఇంటర్నల్ పరీక్షలకు మార్కులను కేటాయించే విధానాన్ని ఎత్తివేస్తున్నట్టు ప్రకటించిన ప్రభుత్వం.. ఇప్పుడు ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.

# శివయ్య కృపతో నియోజకవర్గం ప్రజలు ఆనందంగా ఉండాలి

**– బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**
**– నల్తూరు గ్రామంలో నవగ్రహాల ప్రతిష్టకు 30 వేల విరాళం**
**– ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ జిన్నారం మండల నాయకులు నల్తూరు గ్రామ ప్రజలు**



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: శివయ్య కృపతో నియోజకవర్గం ప్రజలు ఆనందంగా ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కోరారు. శుక్రవారం జిన్నారం మండల పరిధిలోని నల్తూరు శివాలయంలో ఆలయ నిర్వాహకులు స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు సీజీఆర్ ట్రస్ట్ అధినేత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శివయ్య కృపతో నియోజకవర్గ ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా 30 వేల రూపాయల విరాళాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ నిర్వహాకులు ఘనంగా సన్మానించారు.

# దీక్షా దివాస్ లో పాల్గొన్నా నాగారం బిఆర్ఎస్ నాయకులు...





కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గండిమైసి దీక్ష దివాస్ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్,ఉపాధ్యక్షులు బండారు శ్రీకాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్ నాయి, విరాన్న గౌడ్ పాల్గొనడం జరిగింది. కేసీఆర్ త్యాగాల ఫలితమే తెలంగాణ.ఎన్నో ప్రాణ త్యాగాల అమరుల, ఫలితమే ఈ బంగారు తెలంగాణ నూ కాంగ్రెస్ ప్రభుత్వ అన్ని రంగాలలో దిగజార్చుతుంది.6 గ్యారంటీలు అని చెప్పి తెలంగాణ రైతాంగాన్ని, బడుగు సామాజిక వర్గాలను మోసం తో వంచించింది.కేసీఆర్ పాలనా లో తెలంగాణ అభివృద్ధి పథం లో నడిపించారు.మళ్లీ తొందర్లో బిఆర్ఎస్ ప్రభుత్వం యేర్పాటు థత్యమని దీక్షా దివాస్ నాయకులు తెలిపారు. కార్యక్రమం లో నాగారం మున్సిపల్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మల శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ బి శ్రీకాంత్ యాదవ్ ,వీరన్న గౌడ్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్ నాయి. తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల యాత్రకు బయలుదేరిన బహదూర్ పల్లి గ్రామ అయ్యప్ప భక్తులు



కుత్బుల్లాపూర్, నవంబర్ 29 న్యూస్ :- మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి రాష్ట్ర నాయకులు సగ్గిడి మల్లేష్, నాగిల్ల పాండు, భాష ఆధ్వర్యంలో బహుదూర్ పల్లి నుండి వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు స్థానిక సీతారామచంద్ర స్వామి వారికి , హనుమాన్ దేవాలయంలో కట్టమైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమల అయ్యప్పస్వామి దివ్యక్షేత్రం దర్శనం కోసం బయలుదేరారు. అనంతరం రాష్ట్ర నాయకులు సగ్గిడి మల్లేష్,శ్రీనివాస్ భాష, పాండు మాట్లాడుతూ దైవారాధనలో మానసిక ప్రశాంతత దొరుకునని, దైవభక్తితో మానవ మనుగడకు మంచి లక్షణాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కృష్ణారెడ్డి, కోటేశ్వరరావు, తూప్రాన్ అయ్యప్ప భక్తుడు గడ్డం ప్రశాంత్ కుమారు,మైసిగారి నరేష్, మనోహర్, బాల్ రేడ్డి, లింగం, యాదగిరి, రామ్ రెడ్డి, వెంకటేష్,నర్సింగరావు, నరేష్, శైలేష్, మల్లేష్, సంతోష్, శ్రీకాంత్ , వినయ్, శంకర్ , శ్రీనివాస్ , సతీష్, నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటానికి సైనికుల పని చేద్దాం చింతా ప్రభాకర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..... అ ట్లనా కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటానికి సైనికుల్లా పని చేద్దామని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు కంది లోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ఆమరణ దీక్ష చేయడం వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని తెలిపారు. 15 రోజులపాటు తిండి అన్నం లేకుండా ఆయన దీక్ష చేయడం తెలంగాణలోని మొదటి వ్యక్తి అని ఆయన తెలిపారు. సాయుధ పోరాట యోధుల్లాగా పని చేసినటువంటి కేసీఆర్ దీక్ష దివస్ చేయడం మరో కొత్త కోణం అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలు గ్యారెంటీలు అని ఆరుట్ల ఒక్క గ్యారెంటనే చేసి అన్ని గ్యారెంటీలు చేశామని చెప్పడం విడ్డూరమని ఆయన తెలిపారు. కెసిఆర్ సైనికుడిలా దీక్ష చేసి తెలంగాణకు స్వతంత్ర సమరయోధుడిలా పని చేశారని ఆయన తెలిపారు. అలాంటి మహానుభావుడు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ దీక్షా దివస్ తరఫున అందరం సైనికుల్లా పనిచేస్తే . మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ మళ్లీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆయన తెలిపారు. గ్యారంటీల పేరుతో చెప్పకపోయే కాలం గడిపి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం అందరూ చెప్తారని ఆయన తెలిపారు. దీక్షా దివన్ సైనికుల్లా వచ్చేసినటువంటి ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ అందరం కలిసి దీక్షా దివస్ తరఫున వెళ్లాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్యరావు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పాల్గొన్నారు.

# సంగారెడ్డి లోని ఆర్డీవో కార్యాలయం ముందు విద్యార్థుల ధర్నా




సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం..... పాఠశాలలలో ఫుడ్ పాయిజన్ అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ ఆర్డిఓ కార్యాలయం ముందు పిడిఎస్యు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. గురుకులాల్లో ఫుడ్ పైసల్ ఎందుకు అయితుందనేది ఎవరు చెప్పడం లేదని వారు తెలిపారు. అదే వేరే హాస్టల్లో ఎందుకు కావడం లేదు అదే గురుకుల పాఠశాలలో ఎందుకు అవుతుందనేది వీడియోస్ యు ఆధ్వర్యంలో వారు నిర్వహించిన సర్వేలో వెల్లడైందని తెలిపారు. శుక్రవారం ధర్నా నిర్వహించి ఆర్డిఓ రవీంద్రారెడ్డికి వివిధ పత్రం సమర్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. నాణ్యమైన వస్తువులు వాడాలని వారిపై కడియం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీళ్లు డిమాండ్లు చేస్తూనే ఉంటారు వాళ్లు మునిగిపోయిన కూరగాయలు పురుగులు పట్టిన అన్నం పెడుతూనే ఉంటారని ఆయన మండిపడ్డారు. ఎప్పుడైనా చేసేది ఒకటి చెప్పేది ఒకటి ఉండకుండా చెప్పింది చెప్పినట్లుగా ఉ ఒడాలని సందీప్ తెలిపారు.

# కమిషనర్ ఆదేశాలు బేఖాతర్



మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: అధికారులు అంటే భయం లేదా? లేకపోతే మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు అని అనుకుంటున్నారేమో తెలియదు కానీ.. అక్రమ నిర్మాణాన్ని ఆపాలంటూ మున్సిపల్ కమిషనర్ ఆదేశించిన డోంట్ కేర్ అంటూ ఆయన ఆదేశాలను సైతం బేఖతార్ చేస్తూ అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ ఘటన గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో చోటుచేసుకుంది. 506, 507 సర్వే నెంబర్ లో భారీ ఎత్తున భవన నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతి లేకపోవడంతో ఇటీవల ఇటీవల మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ నిర్మాణ పనులను నిలుపుదల చేయించారు. పది రోజులు పనులను చేయకుండా సైలెంట్ గా ఉన్న అక్రమ నిర్మాణదారులు మళ్లీ నిర్మాణ పనులను చేపట్టారు. విషయం తెలవడంతో మున్సిపల్ సిబ్బంది అక్రమ కట్టడాల వద్దకు వెళ్లి పనులను నిలుపుదల చేయించారు. అనుమతి లేకుండా నిర్మాణం చేపడితే మున్సిపల్ తరఫున కూల్చివేస్తామంటూ హెచ్చరించినప్పటికీ మళ్లీ అక్రమ నిర్మాణ పనులు యధావిధిగా సాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ భవన నిర్మాణాన్ని నిర్మించడమే కాకుండా అధికారుల ఆదేశాలను సైతం బేఖాతరు చేయడం ఏంటి అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని 506, 507 సర్వే నెంబర్ లో చేపడుతున్న అక్రమ భవన నిర్మాణం పై కఠిన చర్యలు తీసుకుంటామని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ తెలిపారు.

అక్రమ కట్టడాని ఆపాలని ఆదేశించినప్పటికీ భవన నిర్మాణం చేపట్టడం పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

# మళ్లీ డంపింగ్ యార్డ్ లో వేస్తున్న మట్టి

**- స్పాట్ మీదికి మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది**

**- డంపింగ్ యార్డ్ మట్టి పోయడంపై అధికారులు సీరియస్**



మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ మున్సిపల్ పరిధి పూడూరు గ్రామం లోని క్రాడల్ ప్రాపర్టీస్ వెంచర్ బుద్ధి మారడం లేదు. వెంచర్ పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ లో వెంచర్ కు సంబంధించిన మట్టిని వేయొద్దని మున్సిపల్ అధికారులు హెచ్చరించినప్పటికీ డోంట్ కేర్ అంటూ మళ్లీ డంపింగ్ యార్డ్ లో మట్టిని పోస్తున్నాడంటూ గ్రామస్తులు ఆరోపించారు. ఇటీవల ఈ అంశంపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు అందడంతో డంపింగ్ యార్డ్ లో మట్టి పొయ్యొద్దంటూ వెంచర్ యజమానికి సూచించారు. దాదాపు వారం రోజులు సైలెంట్ గా ఉన్న వెంచర్ యజమాని మళ్లీ డంపింగ్ యార్డ్ లో మట్టి పోయడం ప్రారంభించారు. కమిషనర్ నాగిరెడ్డి దృష్టికి వెళ్లడంతో మున్సిపల్ సిబ్బందిని స్పాట్ మీది పంపి పరిశీలించారు. ఇదేవిధంగా డంపింగ్ యార్డ్ లో మట్టిని పోస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అవసరమైతే జరిమానా సైతం విధిస్తామని మున్సిపల్ సిబ్బంది వెంచర్ నిర్వాహకులకు హెచ్చరించినట్లు తెలుస్తోంది. అయితే వెంచర్ల నుండి మట్టిని తీసి డంపింగ్ యార్డ్ లో ఎందుకు పోస్తున్నారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# శరణార్థిగా గుర్తించండి

హైదరాబాద్ ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కొత్త మలుపు తిరిగింది. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు తెలంగాణ ప్రభుత్వానికి షాకిచ్చారు. ప్రస్తుతం ప్రభాకర్‌రావు అమెరికాలో ఉన్న విషయం తెలిసిందే. తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని అమెరికా ప్రభుత్వానికి ప్రభాకర్ రావు తాజాగా పిటిషన్ పెట్టుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వం తనను ఇబ్బంది పెడుతోందని పిటిషన్‌లో ప్రభాకర్‌రావు పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వంలో తాను కీలక స్థానంలో పనిచేశానని తెలిపారు. రాజకీయంగా తనను వేధిస్తున్నారని ఆరోపించారు. తాను తీవ్ర అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నానని ప్రభాకర్‌రావు పేర్కొన్నారు.

# డిసెంబర్ 1న మాలల సింహ గర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతి మాణిక్యం.... ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ ఒకటవ తేదీన సికింద్రాబాద్ లో జరిగే మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్ కోరారు. సంగారెడ్డి లోని జిల్లా సంఘ భవనంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాలలు కుటుంబ సభ్యులతో సభకు హాజరుకావాలని ఆయన కోరారు. మాదిగలో మాలల మధ్య చిచ్చు పెట్టినటువంటి రేవంత్ రెడ్డి మాల మహానాడు సభ ఎలా ఉంటుందో చూసి ఆశ్చర్య పోవాలని ఆయన కోరారు. రేవంత్ రెడ్డికి ప్రతి దాంట్లో చిచ్చులు పెట్టి ప్రోగ్రాం తప్ప పరిపాలన ప్రోగ్రాం ఏమి ఉ ఒడదని అశోక్ కుమార్ తెలిపారు. పరిపాలనను మొత్తం మరచి ఎవరు ఏమి చేస్తున్నారు వారి కథ ఏంటి ఇలాంటి స్విచ్లు పెట్టడం తప్ప ఆయనకు పాలించడం రాదని తెలిపారు.

# మహాలింగాపురం గ్రామంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: శంకర్‌పల్లి మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా జరిగింది. స్వామియే శరణం అయ్యప్ప శరణం.. శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో గ్రామమంతా మారుమోగింది. శబరిమలై సన్నిధిని తలపించేలా ప్రత్యేక అలంకరణ చేశారు. అష్టాదశ కలశాలతో అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం చేసి కనుల పండుగగా అయ్యప్ప మహా పడి పూజను నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 18 మెట్ల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి మహా శివుని అయ్యప్ప, గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. పడి పూజకు గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారణ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అయ్యప్పకు అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

# గురు రాఘవేంద్ర స్వామి మఠంలో బ్రాహ్మణ కార్తీక సమారాధన కార్యక్రమం..



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి బుల్కాపూర్ వార్డులో గల శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠంలో శుక్రవారం బ్రాహ్మణ కార్తీక సమారాధన కార్యక్రమం చేవెళ్ల సమాఖ్య అధ్యక్షులు ఎల్ వెంకటకృష్ణ, ప్రధాన కార్యదర్శి జి సుదర్శన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అనంతరం సీతా రాముల వారికి అర్చన, అభిషేకాలు చేసి గోవులకు పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ బ్రాహ్మణులు అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. బ్రాహ్మణుల అభివృద్ధి కొరకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. సమాజంలో వివిధ రంగాలలో సేవలు అందించిన బ్రాహ్మణులను ఘనంగా సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాణాల్ని లెక్క చేయక తెలంగాణ సాధించి పెట్టిన ధీరుడు కేసీఆర్!!.

**- దీక్షా దివస్ వేడుకల్లో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్.**





పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారమయ్యేలా పోరాడిన గొప్ప యోధుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ గుర్తు చేశారు. దీక్షా దివస్ సందర్భంగా సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ఆయన హాజరయ్యారు. పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవిశ్రీ ప్రసాద్ , జడ్పీ మాజీ అధ్యక్షురాలు మంజుశ్రీ జైపాల్ రెడ్డి , జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు , మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, బల్ రెడ్డి, సోమి రెడ్డి, మాజీ జెడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్, బుచ్చి రెడ్డి సహా సీనియర్ నేతలు హాజరయ్యారు. పటాన్ చెరు నియోజకవర్గం నుంచి మాదిరి ప్రిథ్వీ రాజ్ తన అనుచరులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఈ వేడుకల్లో పాలు పంచుకున్నారు. తెలంగాణ ప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వరాష్ట్ర కలను కేసీఆర్ సాకారం చేసే క్రమంలో చోటు చేసుకున్న కీలక ఘట్టాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పార్టీ జెండా ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.

# బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజ్ గౌడ్ పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభ

**- విధుల యందు, క్రమశిక్షణ, అంకితభావానికి మారుపేరు బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజ్ గౌడ్**



కొల్చారం, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు: మెదక్ జిల్లాలో పనిచేసి శుక్రవారం వారం రోజు పదవీ విరమణ పొందుతున్న నాగరాజ్ గౌడ్ పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్ ప్రభుత్వ ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఎదుగుతూ తన విధి నిర్వహణతో పాటు బీసీ సంక్షేమ శాఖను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అవిరాల కృషి చేశారని కొని ఆడారు. అధికారులు బదిలీపై వస్తూ ఉంటారు, వెళ్తూ ఉంటారు. కొందరు మాత్రమే విధుల యందు క్రమశిక్షణ అంకితభావంతో పనిచేస్తారని, వారిలో బీసీ సంక్షేమ శాఖ అధికారిగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి నేడు పదవి విరమణ పొందుతున్న నాగరాజుగౌడ్ ఉంటారని ప్రశంసించారు. పదవీ విరమణ శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడపాలని ఆకాంక్షించారు. అంతకుముందు కలెక్టర్ శాలువాలు మెమొంటోలు పూల బొకేలతో బీసీ సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్ ను ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందుతున్న నాగరాజుగౌడ్ గారికి టీఎన్జీవోస్, కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు. బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై శాలువాలు పూల బొకేలతో ఘనంగా సత్కరించారు.

ఈ పదవీ విరమణ సన్మాన సభ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జాముల నాయక్ , మత్స్య శాఖ అధికారి,టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, సంబంధిత బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాలిబండ ఠాణాకు జాతీయ గుర్తింపు.

దేశవ్యాప్తంగా శాలిబండ పీఎస్ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా గుర్తింపు లభించడం అభినందనీ యమని డీజీపీ స్పష్టం చేశారు. ఈక్రమంలో హైదరాబాద్‌లోని శాలిబండ పోలీస్ స్టేషన్ దేశంలో 8 ఉత్తమ పీఎస్‌గా ఖ్యాతి గడించడంలో సీపీ సీవీ ఆనంద్, పోలీసు సిబ్బంది కృషి అద్భుతమని డీజీపీ కొనియాడారు. భువనేశ్వర్‌లో శుక్రవారం జరిగిన డీజీపీల సమావేశంలో శాలిబండ పోలీస్ స్టేషన్‌ను ఉత్తమ పీఎస్‌గా కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటించిందని తెలిపారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, పోలీసు సిబ్బంది ప్రదర్శించిన అవిశ్రాంత కృషి, వృత్తి నైపుణ్యం, వినూత్న పోలీసింగ్ విధానాలకు వల్లే ఈ ఖ్యాతి లభించిందని డీజీపీ ఉద్ఘాటించారు. ఈక్రమంలో హైదరాబాద్ పోలీసుల స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పీఎస్‌ల సిబ్బంది ముందుకు సాగి విజయాలు కైవసం చేసుకోవాలని డీజీపీ వివరించారు.

# నెరవేరిన ఎన్నో ఏళ్ల కల

-మొదటిపేజీ తరువాయి

డివిజన్‌గా ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం కలగనుంది.

**ఎన్నో ఏళ్ల కల..**

కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ.. ఇక్కడి ప్రజల ఎన్నో ఏళ్ల కల. 2014లో రాష్ట్ర విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఇందు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 150 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. అయితే 2017లో దేశంలో ఎక్కడ కూడా కోచ్ ఫ్యాక్టరీల అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి విరుద్ధంగా2018 ఏప్రిల్‌లో మహారాష్ట్రలోని లాతూర్‌లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రూ.625కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ నుంచి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఒత్తిడి పెరగటంతో 2023 జూలై 8న కాజీపేటలో 160 ఎకరాల్లో రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమకు ప్రధాని మోదీ భూమి పూజ చేశారు. 2025లోగా పూర్తయ్యేలా రూ.521కోట్లతో ఈ పరిశ్రమను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. అయితే కోచ్ ఫ్యాక్టరీతో సుమారు 60వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని.. వ్యాగన్ పరిశ్రమ ద్వారా 2వేల మందికి కూడా ఉపాధి లభించే అవకాశాలు లేవని స్థానికులు పేర్కొంటున్నారు.

**డివిజన్‌కు అన్ని అర్హతలు..**

ఏపీ నుంచి విడిపోయాక రైల్వే కనెక్టివిటీ తక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ మారింది. దీంతో తెలంగాణలో కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వెళ్లాయి. అయితే ప్రధానంగా దక్షిణ భారతదేశ రైల్వేకు గేట్‌వేగా ఉన్న కాజీపేటను డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. కాజీపేట మీదుగా ఉత్తర, మధ్య భారతదేశానికి రైళ్లు నడుస్తున్నాయి. కాజీపేట, వరంగల్ స్టేషన్ల మీదుగా నిత్యం సుమారు 200కు పైగా గూడ్స్, ప్యాసింజర్ రైళ్లు నడుస్తున్నాయి. వీటితో పాటు భూపాలపల్లి, గోదావరిఖని, మణుగూరు, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో ఉన్న బొగ్గు రవాణా కాజీపేట మీదుగానే జరుగుతోంది. ఎక్కువ ఆదాయం వచ్చే జంక్షన్లలో కాజీపేట ముందంజలో ఉంది.

**2019లో పీయూష్ గోయెల్ ప్రకటన..**

తెలంగాణలో ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వే డివిజన్లు మాత్రమే ఉన్నాయి. ఆ రెండు కార్యాలయాలు ఒకే చోట ఉండటంతో వాటిని వేరుగా చూడటం లేదు. ఇక



సికింద్రాబాద్ డివిజన్‌కు అతి సమీపంలో ఉండటంతో కాజీపేటకు డివిజన్ ఇవ్వటం కుదరటం లేదని కేంద్రం చెబుతోందని.. అయితే విజయవాడకు కేవలం 30కి.మీ. దూరంలోనే ఉన్న గుంటూరును డివిజన్ చేసినప్పుడు హైదరాబాద్, సికింద్రాబాద్‌కు 120కి.మీ. దూరంలో ఉన్న కాజీపేటను డివిజన్ చేయటంలో అభ్యంతరం ఎందుకనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. నల్లగొండ జిల్లాలో కొంత భాగం గుంటూరు డివిజన్‌లో, మరికొంత భాగం సికింద్రాబాద్‌లో కొనసాగుతోంది. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు కాజీపేట డివిజన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ వచ్చింది. వాస్తవానికి 2019లోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయెల్ దీనిపై స్పష్టతనిచ్చారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశం లేదని లోక్‌సభ వేదికగా వెల్లడించారు. అయినా... రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఈ అంశాన్ని ప్రధాని, కేంద్ర మంత్రుల దృష్టికి తెస్తూనే ఉన్నారు.రాష్ట్ర విభజన సమయంలోనే తెలంగాణలోని వరంగల్ జిల్లా కాజీపేటలో 'ఇంటెగ్రల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ(ఐసీఎఫ్)'ని ఏర్పాటు చేస్తామంటూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

**పునర్విభజన చట్టం ప్రకారం..**

రాష్ట్ర అపాయింట్‌మెంట్ డే నుంచి ఆరు నెలల్లోగా భారతీయ రైల్వే ఫీజిబిలిటీ స్టడీ చేస్తుందంటూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం–2014లోని 13వ షెడ్యూలు, ఐటెమ్ నెంబర్ 10 స్పష్టతనిచ్చింది. రైల్వే కనెక్టివిటీని పెంచడానికి కృషి చేస్తుందని వెల్లడించింది. ఫీజిబిలిటీ స్టడీ కోసం రైల్వే సీనియర్ అధికారులతో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఎలాంటి పురోగతి లేదు. అయితే... 2019 నవంబర్‌లోనే పీయూష్ గోయెల్ దీనిపై స్పష్టతనిచ్చారు. అప్పట్లో బీఆర్ఎస్ ఎంపీ రంజిత్‌రెడ్డి కోచ్ ఫ్యాక్టరీ గురించి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ... కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశం లేదని వెల్లడించారు. అయినా... రాష్ట్రం తరపున అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కేంద్రానికి విజ్ఞప్తులు పంపారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కోరారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీ కోసం రూ.380 కోట్ల విలువైన 150.5 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించింది. రైల్వే శాఖ 60 ఎకరాలను మాత్రమే అడిగితే... రాష్ట్రం ఏకంగా 150 ఎకరాల స్థలాన్నిచ్చింది. వాస్తవానికి భారతీయ రైల్వేలోని 17 జోన్లలో దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచే అత్యధిక ఆదాయం వస్తుంది.

**రైల్వే కనెక్టివిటీ ..**

తెలంగాణలో రైల్వే కనెక్టివిటీ చాలా తక్కువగా ఉంది. కానీ... జోన్ పరిధిలో కోచ్ ఫ్యాక్టరీలు, ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌లు లేవు. దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు అవసరమైన ప్యాసెంజర్ కోచ్‌లను పెరంబుదూరు ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని నుంచి తెప్పించుకుంటున్నారు. ఈ దృష్ట్యా ఇక్కడ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలంటూ 1969 తెలంగాణ ఉద్యమ కాలం నుంచే డిమాండ్ ఉంది. అప్పట్లోనే ఉద్యమకారులు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలంటూ పోరాడారు. తెలంగాణకు ప్రతిపాదించిన కోచ్ ఫ్యాక్టరీని పంజాబ్‌కు తరలించారు. దాంతో మొండి చెయ్యే ఎదురైంది. ఎట్టకేలకు విభజన చట్టంలో మరోసారి కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామంటూ ప్రకటించారు. ఈసారి కూడా హామీ నెరవేరడం లేదు.

**కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో ప్రయోజనం**

కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో రాష్ట్రానికి పలు రకాల ప్రయోజనాలు ఉన్నాయి. దాదాపు రూ.500 కోట్లతో ఏర్పాటు చేసే కోచ్ ఫ్యాక్టరీతో దాదాపు 2000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. దీనికి బదులుగా కాజీపేటలో 'పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్'ను ఏర్పాటు చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది. దీని వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదన్న అభిప్రాయాలున్నాయి. కోచ్‌లను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీని పక్కన పెట్టి, గూడ్స్ వ్యాగన్ల మెయింటెనెన్స్‌కు సంబంధించిన ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌ను పెడితే ప్రయోజనమేమిటని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రశ్నిస్తున్నారు.

## ఇంద్రేశం బీసీ గురుకుల బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ



సంగారెడ్డి జిల్లా/ పటాన్చెరు మండలం, ఇంద్రేశం ,నవంబర్28(వుదయం ప్రతినిధి): ఇంద్రేశం బీసీ గురుకుల బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి. లిపాఠశాలలో అవసరమైన మరమ్మతులు వెంటనే చెప్పటాలని ఆదేశం. లిప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడి. లిసంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు కృషి.పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బిసి బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కిచెన్ షెడ్డు డైనింగ్ హాలు, స్టోర్ రూమ్, మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారుల ఆదేశించారు. మరుగుదొడ్లు కిటికీలు డోర్ లకు అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపల్ ఆదేశించారు. భవనం యజమానితో మాట్లాడి పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని



కస్తూరిబా పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు తాసిల్దారులు ఎంఈవోలు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకత నిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనమందేల చూడడంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగు కోసం చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు వారి స్థాయిలో జరిగే మరమత్తు పనులను ఆయా భవనాల యజమానులతో మాట్లాడి వెంటనే చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థులకు మేలు ప్రకారం నాణ్యమైన భోజనం అందాల చూడాలని ఎక్స్పైరీ డేట్ దాటిన వస్తువులు వాడకూడదు అని సూచించారు. వసతి గృహాలకు గురుకుల పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం నాణ్యతతో ఉండేలా పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి ఒ కిరణ్ కుమార్,

తహసిల్దార్ రాంబాబు, వసతి గృహ అధికారులు,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

తీసుకొచ్చినట్లు నవీన్‌మిత్తల్ వెల్లడించారు.

## వాళ్ల వ్యాఖ్యలపై నేను స్పందించను..



**నల్గొండ:** తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తెచ్చుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ –విజయవాడ 65వ జాతీయ రహదారికి వచ్చే జనవరి చివరిలో టెండర్లు పిలిచి మార్చిలోపు ఆరు లైన్ల రహదారిగా మార్చుతామని చెప్పారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. రూ. 30 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీలను ఆహ్వానించి వారితో శంకుస్థాపన చేయిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన విధంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ. 500కు సిలిండర్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో పర్యటిస్తారని.. ఆ తేదీని రేపు ప్రకటిస్తామని చెప్పారు. పలు ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన, మెడికల్ కాలేజ్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడతారని అన్నారు. ఫామ్ హౌస్‌లో ఉన్న కేసీఆర్ గురుకులాకు పోదామంటే తాను వస్తాను.. కానీ పిలగాళ్లు కేటీఆర్, హరీష్ వాఖ్యలపై తాను మాట్లాడనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

## గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి



-మొదటిపేజీ తరువాయి

బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, పుకార్లతో భయాందోళనలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. గురుకులాల్లో తరచూ తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని అన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని సీఎం చెప్పారు. పౌష్టికాహారాన్ని అందించేందుకు డైట్ ఛార్జీలను కూడా పెంచామని తెలిపారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిని ఉద్యోగాల్లోంచి తొలగిస్తామని హెచ్చరించారు. పదేపదే హెచ్చరించినా పరిస్థితిలో మార్పు రావడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రేవంత్ అన్నారు. బాధ్యులపై జిల్లా కలెక్టర్లు వేటు వేయాలని ఆదేశించారు

# దూసుకుపోతున్న 'మెట్రో'.. రికార్డుసాయిలో ప్రయాణికులు

**హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రో రైలులో ఇప్పటివరకు 63 కోట్ల మందికి పైగా ప్రయాణం చేశారని ఎల్అండ్‌టీ ఎండీ కేవీబీ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఏడేళ్లు పూర్తి చేసుకుంది. ఇందుకు సంబంధించిన వేడుకలు అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఇవాళ(గురువారం) జరిగాయి. మెట్రో ప్రయాణంలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని ఎల్అండ్‌టీ ఎండీ కేవీబీ రెడ్డి తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి ఇప్పుడు ఈ స్థితికి మెట్రో వచ్చిందని చెప్పారు. ఏడేళ్ల క్రితం ఇదే రోజున ప్రధానమంత్రి నేంద్రమోదీ మెట్రో రైల్ ప్రారంభించారని గుర్తుచేశారు. మెట్రోతో పాటు తన ప్రయాణం కూడా 7ఏళ్లు పూర్తి అయ్యిందని చెప్పారు. ఎల్ అండ్ టీ చేపట్టిన ప్రతి ప్రాజెక్టు విజయవంతంగా ముందుకు వెళుతుందని అన్నారు.

**ప్రభుత్వ సహకారం..**

ప్రభుత్వం నుంచి ఈ ప్రాజెక్టుకు మంచి సహకారం వచ్చిందన్నారు. రాబోయే మూడు నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు లాభాల్లోకి వస్తుందని వివరించారు. ప్రజా రవాణాపై చాలా ఒత్తిడి ఉందని అన్నారు. ఢిల్లీ మెట్రో 22 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. మెట్రో ప్రాజెక్టుల్లో ఢిల్లీ మెట్రో ప్రథమ స్థానంలో ఉంటే.. హైదరాబాద్ మెట్రో మూడోస్థానంలో ఉందని తెలిపారు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంలో మెట్రో రైల్‌లో బ్యాక్ బోన్‌గా ఉండనున్నాయని చెప్పారు. హైదరాబాద్ మెట్రో చాలా ఏకో ఫ్రెండ్లీ సిస్టమని తెలిపారు. కార్బన్ కమిషన్‌ను తగ్గించడంలో హైదరాబాద్ మెట్రో చాలా కీలకంగా ఉందని తెలిపారు. హైదరాబాద్‌లో 7 నుంచి 8 శాతం ప్రయాణికులను మెట్రో తమ గమ్యస్థానాలకు చేర్చుతుందని అన్నారు. కరోనా టైంలో కొంత ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. తర్వాత అన్ని మెట్రోల కంటే వేగంగా హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికులు ప్రయాణించారని అన్నారు. ఇప్పుడు సాధారణంగా 4.67 లక్షల ప్యాసింజర్స్ ఉండగా అత్యధికంగా 5.6 లక్షల ప్యాసింజర్స్ వచ్చారన్నారు. అమీర్‌పేట్ మెట్రో ఉదయం సాయంత్రం సమయాల్లో చాలా ఎక్కువ రద్దీగా ఉందని, ప్రయాణికులకు సౌకర్యవంతమైన రవాణాను అందించేందుకు హైదరాబాద్ మెట్రో రైలు కట్టుబడి ఉందని తెలిపారు.

**విస్తరణ జరగకపోవడంతో..**

కాగా.. గత పదేళ్లలో ఏ మాత్రం విస్తరణ జరగకపోవడంతో హైదరాబాద్ మెట్రో దేశంలో రెండో స్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయిందని హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మొదటి స్థానంలో ఢిల్లీ (415 కిలోమీటర్లు), రెండో స్థానంలో బెంగళూరు (74 కిలోమీటర్లు) ఉన్నాయని చెప్పారు. అక్కడి ప్రభుత్వాలు చొరవ తీసుకోవడంతో మెట్రో విస్తరణ పెద్దఎత్తున జరిగిందన్నారు. మనవద్ద 69 కిలోమీటర్ల వరకే చేపట్టామని, విస్తరణ గురించి వెంటనే పట్టించుకోకుంటే 9వ స్థానానికి పడిపోయే ప్రమాదం ఉందని చెప్పారు.



హైదరాబాద్ మెట్రో ప్రారంభించి ఏడేళ్లయిన సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి రసూల్‌పురాలోని మెట్రో భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నగరంలో అన్ని ప్రాంతాలకు మెట్రో రైలును నడిపించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. మొదటి దశ సమయంలో మెట్రో వద్దని చాలామంది వ్యతిరేకించారని, ఇప్పుడు తమకంటే తమకు కావాలని పట్టుపడుతున్నారని తెలిపారు. మొదటి దశ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి రెండో దశ ప్రతిపాదనలను స్వయంగా సమీక్షించారని చెప్పారు. జనవరి నుంచి సెప్టెంబరు వరకు పదిసార్లు తమతో సమీక్షలు నిర్వహించారన్నారు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ప్రపంచంలోనే విజయవంతంగా మెట్రోను నడిపిస్తున్న ఏకైక నగరంగా హైదరాబాద్ నిలుస్తుందని వ్యాఖ్యానించారు.

**కేంద్రానికి డీపీఆర్ సమర్పణ**

రెండో దశలో 116.4 కిలోమీటర్ల మేర ఆరు కారిడార్లను ప్రతిపాదించామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. 6వ కారిడార్ (ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్‌సిటీ వరకు 40 కి.మీ.) ప్రతిపాదనలు విడిగా రూపొందించామని, మిగిలిన 5 కారిడార్ల (76.4కి.మీ.) పనుల డీపీఆర్ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంతో నవంబరు 4న కేంద్రానికి సమర్పించామని చెప్పారు. రెండు నెలల్లోపు కేంద్రం నుంచి అనుమతి రావచ్చని తెలిపారు. రెండో దశలో రైళ్ల సగటు వేగం గంటకు 35 కిలోమీటర్లు ఉంటుందని, దీన్ని నాగోల్–ఎయిర్‌పోర్ట్ లైన్‌లో పెంచే అవకాశం ఉందన్నారు. ఈ మార్గంలో మొత్తం 24 స్టేషన్లను ప్రతిపాదించామని, వాటిలో 4 స్టేషన్లు తగ్గించి వేగం పెంచుతామన్నారు. ప్రారంభంలో 3 కోచ్‌లతో రైళ్లను నడిపిస్తామని, తర్వాత 6 కోచ్‌లకు పెంచుతామన్నారు. ఫేజ్–1 అనుభవంతో పార్కింగ్, బస్‌బేలు, ఆటోల కోసం స్టేషన్ల గ్రౌండ్ లెవెల్‌లో స్థలాలు సేకరిస్తామన్నారు. రెండో దశ విస్తరణలో కిలోమీటర్‌కు నిర్మాణ వ్యయం రూ.318 కోట్లుగా అంచనా చేశామని చెప్పారు. రెండో దశలో ప్రతిపాదించిన 5 కారిడార్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.7,313 కోట్లు (30శాతం), కేంద్రం వాటా రూ.4,230 కోట్లు (18శాతం) కాగా, మిగ తా 48శాతం అంటే రూ.11,693 కోట్లను కేంద్ర ప్రభుత్వం పూచీకత్తుతో జైకా, ఏడీబీ, ఎన్‌డీబీ వంటి అంతర్జాతీయ బ్యాంకుల నుంచి రుణాలు సేకరిస్తున్నామని ఎంవీఎస్ రెడ్డి వివరించారు. ఈ రుణాలపై 2 శాతం వడ్డీ ఉంటుందన్నారు. మిగతా 4శాతం అంటే రూ.1,033 కోట్ల పెట్టుబడిని పీపీపీ విధానంలో సమకూర్చుకుంటామని తెలిపారు. మొదటి దశలో భారతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలపై వడ్డీ 9 శాతం నుంచి 10 శాతం ఉండటంతో నిర్మాణ సంస్థపై భారం పెరిగిందని చెప్పారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు చేపడుతున్న 7.5 కిలోమీటర్ల పనులను జనవరిలో ప్రారంభిస్తామని చెప్పారు. ఇక్కడ మార్కెట్ ధర గజానికి రూ.23 వేలు ఉందని, తాము రూ.65 వేలు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

**విశేష ప్రజాదరణ..**

హైదరాబాద్ మెట్రోరైలు అనతికాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. ట్రాఫిక్, కాలుష్య రహితమైన ప్రయాణాన్ని అందిస్తూ విభిన్నవర్గాలకు చేరువైంది. మెరుగైన రవాణాను అందిస్తోంది. తొలిరోజుల్లో సగటున 1.60 లక్షల నుంచి 2.10 లక్షల మంది రాకపోకలు సాగించగా, ప్రస్తుతం 5.6 లక్షల వరకు ప్రయాణిస్తుండటం ఆసక్తికరంగా మారింది. ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లో సుమారు రూ.14,132 వేల కోట్ల వ్యయంతో మెట్రో ప్రాజెక్టును ప్రారంభించారు. 2017 నవంబర్ నుంచి ఎల్బీనగర్–మియాపూర్(%ాదీఖుస్త్రుతీ–వీఱఖుజూబతీ%), జేబీఎస్–ఎంజీబీఎస్, నాగోలు–రాయదుర్గం కారిడార్ల పరిధిలోని 69.2 కిలోమీటర్ల మార్గంలో రైళ్లు నడుస్తున్నాయి. ఆరంభంలో హైదరాబాద్ మెట్రోరైలు అధికారులు చాలా సవాళ్లను ఎదుర్కొన్నారు. హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్అండ్‌టీ అధికారులు తీవ్రంగా కృషి చేసి ఆయా కారిడార్లలో పిల్లర్ల నిర్మాణానికి కావాల్సిన ఆస్తుల సేకరణకు పకడ్బందీగా చేశారు. సమర్థవంతంగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు.

**ప్రతి 3 నుంచి 6 నిమిషాలకో రైలు**

మెట్రోరైళ్లకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతున్న రైళ్లు రాత్రి 11 గంటల వరకు నిర్విరామంగా నడుస్తూ అన్ని వర్గాల ప్రజలకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. ప్రతి 3 నుంచి 6 నిమిషాలకోసారి రైలు వస్తుండటంతో ప్రయాణికులు పెద్ద ఎత్తున వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారు. కొవిడ్ కాలంలో ప్రయాణికుల సంఖ్య కొంతమేరకు తగ్గినా మళ్లీ పుంజుకుంది. కారిడార్–1లోని ఎల్బీనగర్‌లో రోజుకు 40 నుంచి 50 వేల మంది, కారిడార్ 3లోని రాయదుర్గంలో 35 నుంచి 40 వేల మంది ప్రయాణిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. కారిడార్–2 జేబీఎస్–ఎంజీబీఎస్‌లో తక్కువ మొత్తంలో ఉంటున్నారని, ఈ మార్గంలో రోజులో గరిష్ఠంగా 25 వేలు దాటడం లేదని పేర్కొంటున్నారు. వచ్చే మూడేళ్లలో 80 కోట్ల మందికి చేరేందుకు ప్రయత్నిస్తామని అధికారులు చెబుతున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794